## హుస్నాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయ కేతనం

20వార్డుల్లో 16 స్థానాల్లో కాంగ్రెస్ 4 స్థానాల్లో బిఆర్ ఎస్ పార్టీ

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. 20వార్డుల్లో 16 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా , 4 వార్డుల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందింది. 1 వార్డులో చెన్నమనేని అనూష కాంగ్రెస్ 2 వార్డులో బూరుగు లత కాంగ్రెస్ 3 వార్డులో కొండ రజిత కాంగ్రెస్, 4 వార్డులో పిల్లి తిరుపతి కాంగ్రెస్ , 5 వార్డులో బొల్లిశెట్టి రాజు కాంగ్రెస్, 7 వార్డులో చిత్తారి పద్మ వెంకటేశ కాంగ్రెస్, 8 వార్డులో కేశవేణి నరేశ కాంగ్రెస్ , 9 వార్డు లో గడిపె సతీష్ బిఆర్ ఎస్ , 10 వార్డులోల సొప్పల మంజుల కాంగ్రెస్ 11 వార్డులో యుపూరి వరప్రసాద్ కాంగ్రెస్, 12 వార్డులో కేశవేణి రమేశ్ కాంగ్రెస్ , 13 వార్డు బొల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ , 14 వార్డు దండి లక్ష్మి కాంగ్రెస్, 15 వార్డు అకుల రజితవెంకన్న కాంగ్రెస్ , 16 వార్డు వైద్యకిరణ్, కాంగ్రెస్, 17 వార్డు గాడిపోత రవిందర్, బిఆర్ ఎస్ , 18 వార్డు వాల సుప్రజానవీన్, 19 వార్డు బత్తుల స్వరూప కాంగ్రెస్ , 20 వార్డు శోభన్ గొపాగానికాంగ్రెస్ లు గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు.

## సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ సర్కార్: హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుంది...బిఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులను వెనుక్కి తీసుకెళ్లి అభివృద్ధి జరుగకుండ పగబట్టిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. రాజకీయంగా లబ్దిపొందేందుకు మంత్రులు, ఎంపిలు సిద్దిపేట అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ భవన్‌లో బిజెపి నుండి పలువురు యువకులు మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు వారి మెడలో గులాబి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేటకు మంజూరైన నిధులను సిఎం రేవంత్‌రెడ్డి దారి మళ్లించారన్నారు. వెనుక్కి వెళ్లిన నిధులన్ని మాకు సమయం వచ్చినప్పుడు మళ్లి ఇక్కడకు తీసుకువస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, నాయకులు శ్రీకాంత్, అరవింద్‌రెడ్డి, రాజు,ఇర్షాద్ హుస్సేన్, మేరసత్తయ్య సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

ఒక వార్డుకే పరిమితమైన బిఆర్ఎస్

14 వార్డుల్లో 10 చోట్ల కాంగ్రెస్ విజయం

3 వార్డుల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు



**ప్రజాపక్షం/చొప్పదండి:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌కు చొప్పదండి మున్సిపాలిటీ కైవసం చేసుకుంది. డిసిసి ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపాలిటీలో 14 వార్డులకు గాను 10 వార్డులు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఒకటో వార్డులో వడ్లూరి సరిత (కాంగ్రెస్), రెండో వార్డులో కొట్టె సునిత (కాంగ్రెస్), మూడో వార్డు చిల్ల అర్చన( బిజెపి), నాలుగో వార్డు కనుమల్ల రాజశేఖర్ (కాంగ్రెస్), ఐదో వార్డు వడ్లూరి అనూష(కాంగ్రెస్), 6 వార్డు ఒలుగోతుల సురేష్ (కాంగ్రెస్), ఏడో వార్డు కొత్త సుమలత ( బిఆర్ ఎస్), 8 వార్డు రాజన్నల రాజు (బిజెపి), 9వ వార్డు గుర్రం రాజేందర్ (కాంగ్రెస్), పదో వార్డు గుర్రం సుజిత్ (కాంగ్రెస్), 11 వార్డు పిట్టల వెంకటేష్ (కాంగ్రెస్), 12వ వార్డు ముద్దం రాజేశ్వరి (కాంగ్రెస్), 13 వార్డు జిట్ట మంగ(బిజెపి), 14వ వార్డు పెరుమాండ్ల మానస(కాంగ్రెస్)లు గెలుపొందారు. బిజెపి మూడు స్థానాలు గెలుచుకోగా బిఆర్ఎస్ ఒక స్థానానికి మాత్రమే గెలుచుకుంది. చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆద్వర్యంలో తహసీల్దార్ నవీన్, రిటర్నింగ్ అధికారులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం ఓట్ల లెక్కింపు చేశారు. గెలుపొందిన అభ్యర్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గెలుపొందిన అభ్యర్థులు పట్టణంలో సంబరాలు చేసుకుని టపాసులు పేల్చారు. కాంగ్రెస్‌లో గెలుపొందిన అభ్యర్థులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి కృతజ్ఞతలు తెలియజేయగా వారిని అభినందించి శాలువాతో సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్‌తో పాటు హైదరాబాదు అదనపు కలెక్టర్ జి.జితేందర్, జిల్లా ఆడిట్ అధికారి ఎం.మనోహర్, ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్ నోడల్ అధికారి వి.జగదీశ్వర్, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, మున్సిపల్ ఏఈ నరేష్, టిపిఓ తిరుపతమ్మ, సీనియర్ అకౌంటెంట్ ఎం.నరేందర్‌లు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/హుజూరాబాద్:** హుజూరాబాద్ మున్సిపోల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. 30 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 16 సీట్లు కాంగ్రెస్. 8 సీట్లు బీఆర్ఎస్, 5 సీట్లు బీజేపీ, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. అయితే మున్సిపల్ చైర్మన్ కోసం అవసరమైన 16 కాంగ్రెస్ సీట్లు సాధించి వేరే పార్టీ మద్దతు అవసరం లేకుండా చైర్పర్సన్ సీటును తీసుకోనుంది. 1వ వార్డు కౌన్సిలర్ గా మ్యాకల స్వరూప (కాంగ్రెస్), 2వ వార్డు కౌన్సిలర్ గా సమీరా గఫార్ (బీఆర్ఎస్), 3వ వార్డు కౌన్సిలర్గా గందె శ్రీనివాస్ (బీఆర్ఎస్), 4వ వార్డు కౌన్సిలర్ గా ప్రతాప తార తిరుమల్ రెడ్డి (బీఆర్ఎస్), 5వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత (కాంగ్రెస్), 6వ వార్డు కౌన్సిలర్ బండ సిందూజ (బీఆర్ఎస్), 7వ వార్డు కౌన్సిలర్ గా బండ నరేష్ (బీఆర్ఎస్), 8వ వార్డు కౌన్సిలర్ గూడూరి అంజలి (కాంగ్రెస్), 9వ వార్డు కౌన్సిలర్ గా ఇల్లందుల సమ్మయ్య (కాంగ్రెస్), 10వ వార్డు కౌన్సిలర్ కోలుగూరి సుమలత (కాంగ్రెస్), 12వ వార్డు కౌన్సిలర్ (బీజేపీ), 11వ వార్డు కౌన్సిలర్ గా జున్నోతూ భాస్కర్ వర్ధినేని రవీందర్రావు, 13వ వార్డు కౌన్సిలర్ గా సందమల్ల పుణ్య బాబు, 14వ వార్డు కౌన్సిలర్ గా వజ్జెపల్లి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), 15వ వార్డు కౌన్సిలర్ బానోతు వెంకట్ (కాంగ్రెస్), 16వ వార్డు కౌన్సిలర్ గా బండ వెన్నెల (కాంగ్రెస్), 17వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ ఖాలీద్ (కాంగ్రెస్), 18వ వార్డు కౌన్సిలర్ గా ప్రతాప మంజుల కృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ గా గోస్కుల రాజ్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), 20వ వార్డు కౌన్సిలర్ గా దామెర అనూష అనురాగ్ రోహిత్ (బీజేపీ), 21వ వార్డు కౌన్సిలర్ పంజాల మనోజ్ (బీజేపీ), 22వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి శ్రీలేఖ (కాంగ్రెస్), 23వ వార్డు కౌన్సిలర్ కాళీధస్ లక్ష్మీదుర్గ (బీజేపీ), 24వ వార్డు కౌన్సిలర్గా నాంపల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్), 25వ వార్డు కౌన్సిలర్ గా కొండ ప్రశాంతి (బీజేపీ), 26వ వార్డు కౌన్సిలర్ గా కేసిరెడ్డి లావణ్య నర్సింహా రెడ్డి (బీఆర్ ఎస్), 27వ వార్డు కౌన్సిలర్ గా కోయాల్కారు భారతి బాలాజీ (కాంగ్రెస్), 28వ వార్డు కౌన్సిలర్ గా తాళ్లపల్లి రమేష్ (కాంగ్రెస్), 29వ వార్డు కౌన్సిలర్ గా బోరగాల మొగిలి (కాంగ్రెస్), 3వ వార్డు కౌన్సిలర్ గా రొంటాల సుహాసిని (కాంగ్రెస్)లు గెలుపొందారు.

# ‘ధర్మపురి’ ప్రజలకు రుణపడి ఉన్నా

ధర్మపురిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

మంత్రి లక్ష్మ ణ్ కుమార్

జగిత్యాలలో కాంగ్రెస్‌దే పై చేయి

ఆరు స్థానాల్లో బిజెపి,

నాలుగు స్థానాల్లో బిఆర్ఎస్

15 చోట్ల సత్తా చాటిన ఇండిపెండెంట్లు





**ప్రజాపక్షం/ధర్మపురి/జగిత్యాల:** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ లో 15 వార్డులకు గాను15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిపొందారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.ఇంతటి ఘన విజయం అందించిన నా ధర్మపురి ప్రజలకు రుణపడి ఉన్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారం ఉందని విర్రవీగితే ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారని అడ్లూరి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పెద్దలు కొందరు అధికారం ఉందని అహంకారంతో వ్యవరిస్తే ధర్మపురి ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ధర్మపురిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ధర్మపురి అభివృద్ధికి కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. బల్దియాలోని 15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేసి క్లీన్ స్వీప్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఓట్ల లెక్కింపు జరపగా 3 రౌండ్ల లెక్కింపులో ఐదేసి వార్డుల చొప్పున లెక్కించిన అధికారులు ఫలితాలను వెల్లడించారు. లెక్కింపు ప్రారంభం నుండి చివరి వరకూ పోటీ అనేది లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం అందుకున్నారు. గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో అయ్యోరి వేణుగోపాల్, సంగనబట్ల దినేష్,ఇందారపు రామయ్య, కొమురెల్లి పవన్ కుమార్,వేముల నాగలక్ష్మి , ముడుసుల ప్రశాంత్, వాంకుడొతు విజయ్ బాబు, జింజిరికాని సువర్ణ, వీరవేణి నాగలక్ష్మి , సంగి ఆనంద్, జక్కు పద్మ, చుక్క సంధ్య, చీపిరిశెట్టి రాజేష్,వేముల రమాదేవి, వొజ్జల లక్ష్మ ణ్ లు ఉన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు మంత్రి అడ్లూరి సూచనతో శిభిరంకు తరలివెళ్లారు. **జగిత్యాల :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీదే పై చేయిగా మారింది. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపును అధికారులు చేపట్టారు. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా మూడు కౌంటింగ్ హాళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. మూడు రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ 23 స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ ఆరు స్థానాల్లో, బీఆర్ఎస్ నాలుగు స్థానాల్లో విజయం సాధించారు. ఏఐఎంఐఎం అభ్యర్థులు రెండు చోట్ల , 15 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించి తమ సత్తా చాటారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి ఆవాంచనీయ ఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. కౌంటింగ్ సజావుగా జరిగేలా జిల్లా కలెక్టర్ సత్య ప్రపాద్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, రాజ గౌడులు పర్యవేక్షించారు. జగిత్యాల మున్సిపల్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనుచరులు 35 చోట్ల విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థులను అభినందించి షాలువాలతో సన్మానించారు. అనంతరం పలువురు అభ్యర్థులు తమ, తమ వార్డులో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు.

## దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపైనే

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లాలోని వసతి గృహలలోని విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడోత్సవాలు నిరహించినట్లు జిల్లా అధికారి రాజ్ కుమార్ పేర్కొన్నారు. క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా అడిషినల్ కలెక్టర్ బి.ఎస్. లత పాల్గొన్నారు. అడిషినల్ కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులని, దేశా భవిషత్తు నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని ప్రతి విద్యార్థి మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అలాగే చదువులో క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎసిడి నివాస్ నాయిక్, వసతిగృహ అధికారులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో మెజారిటీ స్థానాల్లో బిజెపి గెలుపు

14 డివిజన్‌లలో కాంగ్రెస్..

9 డివిజన్‌లలో బిఆర్ఎస్ గెలుపు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ కార్పోరేషన్ లోని 66 డివిజన్ లకు గాను భారతీయ జనతా పార్టీ 30 స్థానాల్లో గెలవగా, కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ లలో, బిఆర్ ఎస్ 9 స్థానాల్లో విజయం సాధించింది. ఎంఐఎం మూడు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రెండు స్థానాల్లో, స్వతంత్రులు 8 స్థానాల్లో గెలుపొందారు. 57వ డివిజన్‌లో పోటి చేసిన సిపిఐ హోరాహోరీగా పోరాడి స్వల్ప తేడాతో ఓటమి చెందింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియ మున్సిపల్ కేంద్రాల్లో మధ్యాహ్నం వరకే ఫలితాలు వెలువడగా కరీంనగర్ కార్పోరేషన్ లెక్కింపు మాత్రం సాయంత్రం వరకు కొనసాగింది. కరీంనగర్ కార్పోరేషన్ లోని ఒకటవ డివిజన్‌లో బారి అపర్ణ బిజేపి, రెండవ డివిజన్ లో కొలగాని శ్రీనివాస్ బిజెపి, మూడవ డివిజన్ లో సాధినేని లావణ్య బిజెపి, నాలుగవ డివిజన్ భూపతి రవిందర్ బిజేపి, ఐదవ డివిజన్ గాదె రూప బీఆర్ఎస్, ఆరవ డివిజన్ మేకల వెంకటేశ్ బిజేపి,ఏడవ డివిజన్ ఆకుల నందిని స్వతంత్ర, ఎనిమిదవ డివిజన్ కాలువ మల్లేశం బిఆర్ఎస్, తొమ్మిదవ డివిజన్ వసంత లక్ష్మి కాంగ్రెస్, పదవ డివిజన్ సొగాని కొంరయ్య స్వతంత్ర, పదకొండవ డివిజన్ ఆకుల నర్మద కాగ్రెస్, పన్నెండవ డివిజన్ చొప్పరి జయశ్రీ బిజేపి, పదమూడవ డివిజన్ తెల్ల లక్ష్మి స్వతంత్ర, పద్నాలుగవ డివిజన్ గడ్డి ప్రదీప్ బిఆర్ఎస్,పదిహేనవ డివిజన్ విప్పల సాయిజ్యోతి పార్వర్డ్ బ్లాక్ పార్టీ, పదహరవ డివిజన్ కాంతాల జగన్ రెడ్డి కాంగ్రెస్,పదిహేడవ డివిజన్ వేముల కవిత స్వతంత్ర, పద్దేనిమిదవ డివిజన్ వాసాల రమేష్ బిజేపి, 19వ డివిజన్ సుధగోని మాధవి బిఆర్ ఎస్,20వ డివిజన్ పర్వతం మల్లేశం స్వతంత్ర, 21వ డివిజన్ వరాల నర్సింగం కాంగ్రెస్, 22వ డివిజన్ బండ రమణారెడ్డి బిజేపి, 23వ డివిజన్ గుమ్మడి రాజ్ కుమార్ కాంగ్రెస్, 24వ డివిజన్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి బిజేపి, 25వ డివిజన్ గంటా శ్రీనివాస్ కాంగ్రెస్, 26వ డివిజన్ వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్, 27వ డివిజన్ బొట్ల శ్యామల పార్వర్డ్ బ్లాక్, 28వ డివిజన్ నున్సావత్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్, 29వ డివిజన్ సోమిడి వేణు ప్రసాద్ బిజేపి, 30వ డివిజన్ కల్లెపల్లి శారద కాంగ్రెస్, 31వ డివిజన్ ముకద్దార్ హుస్సేన్ బిఆర్ఎస్, 32వ డివిజన్ షేక్ యూసుఫ్ బిఆర్ఎస్, 33వ డివిజన్‌హీనా ఆఫ్రీన్ కాంగ్రెస్,34వ డివిజన్ సమీనా పర్వీన్ స్వతంత్ర, 35వ డివిజన్‌సాదవేణి సుజాత బిజేపి, 36వ డివిజన్ తోట అనిల్ బిజేపి, 37వ డివిజన్ కేవిపిపి చంద్ర బిజేపి, 38వ డివిజన్ దేవసాని సరస్వతి బిజేపి, 39వ డివిజన్ మాసం గణేష్ స్వతంత్ర,40వ డివిజన్ నలువాల పుష్పలత బిఆర్ఎస్, 41 వేనంక రేణుక బిజేపి,42వ డివిజన్ వై సునీల్ రావు బిజేపి, 43వ డివిజన్ పొన్నం లక్ష్మి గౌడ్ బిజేపి, 44వ డివిజన్ చాడగొండ కవిత కాంగ్రెస్, 45వ డివిజన్ గుగ్గిళ్ల జయశ్రీ బిఆర్ఎస్, 46వ డివిజన్ మల్లిఖార్జున రాజేందర్ కాంగ్రెస్,47 వ డివిజన్ గాజ రమా బిజేపి, 48వ డివిజన్ కర్ర పద్మ బిజేపి, 49వ డివిజన్ ఎన్నం లక్ష్మి ప్రకాశ్ బిజేపి, 50వ డివిజన్ బి. ప్రవీణ్ రావు బిజేపి, 51వ డివిజన్ బండారి వేణు బిజేపి, 52వ డివిజన్ సరిల్ల రాజకుమారి కాంగ్రెస్, 53వ డివిజన్ కొంపల్లి శ్వేత బిజేపి, 54వ డివిజన్ గొట్టెముక్కుల ఉమారాణి బిజేపి,55వ డివిజన్ గుగ్గిళ్లపు మంజుల బిజేపి, 56వ డివిజన్ తాటి ప్రభావతి బిజేపి,57వ డివిజన్ రమ్మశ్రీ బిజేపి, 58వ డివిజన్ సర్దార్ రవిందర్ సింగ్ బిఆర్ఎస్, 59వ డివిజన్‌మహ్మద్ మాజిద్ హుస్సేన్ స్వతంత్ర, 60వ డివిజన్ నసీమ్ సుల్తానా ఎంఐఎం, 61వ డివిజన్‌మహ్మద్ ఆథీఫ్ ఎంఐఎం,62వ డివిజన్ పెద్దపల్లి శ్రీలేఖ బిజేపి, 63వ డివిజన్ దేశ శిల్ప బిజేపి, 64వ డివిజన్ శ్రీజా పడాల కాంగ్రెస్, 65వ డివిజన్ మోసిన్ మొహియుద్దీన్ ఎంఐఎం, 66వ డివిజన్ వంగల పవన్‌కుమార్ లు గెలుపొందారు.

## సిద్దిపేటలో గుబాళించిన గులాబీ



**ప్రజాపక్షం/సిద్దిపేట:** బిఆర్ఎస్ పురిటిగడ్డ.. సిద్దిపేట జిల్లాలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ కారు జోరు కొనసాగించింది. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలో గజ్వేల్, దుబ్బాక, చేర్యాలలో మున్సిపల్ పీఠాలను బిఆర్ఎస్ కైవసం చేసుకొని తనపట్టును నిలుపుకొంది. హుస్నాబాద్ మున్సిపాల్టీలో కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. మంత్రి పొన్నం సొంత నియోజక వర్గం హుస్నాబాద్‌లో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవటం మున్సిపల్ చైర్మన్ పీఠం హస్తగతమైంది. భారతీయ జనతా పార్టీ నాలుగు మున్సిపాల్టీలో రెండు మున్సిపాల్టీలో ఖాతా తెరువలేదు..మరో రెండు మున్సిపాల్టీలో గజ్వేల్‌లో ఒకటి, దుబ్బాకలో రెండు స్థానాలకేపరిమితమైంది. సిద్దిపేట జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాల్టీల్లో 72 వార్డులకు 326 అభ్యర్థులు పోటీ చేశారు. చేర్యాల మున్సిపాల్టీలో 12 వార్డులకు 7 బిఆర్ఎస్, 5 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్‌కు దక్కనుంది. దుబ్బాక మున్సిపాల్టీల్లో 20వ వార్డులకు బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 4, బిజెపి 2, ఆల్ ఇండియా బ్లాక్ 1 స్థానం, స్వతంత్రులు ఇద్దరు విజయం సాధించారు. బిఆర్ఎస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. గజ్వేల్ మున్సిపాల్టీలో 20 స్థానాలకు బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 7, బిజెపి 1, స్వతంత్రులు ఒక్క స్థానంలో విజయం సాధించారు. చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకొంది. హుస్నాబాద్ మున్సిపాల్టీలో 20 వార్డులో 16 వార్డులు కాంగ్రెస్, నాలుగు స్థానాలను బిఆర్ఎస్ గెలుచుకుంది. జిల్లాలో నాలుగు మున్సిపాల్టీలో గజ్వేల్,దుబ్బాక, చేర్యాలలో బిఆర్ఎస్ కైవసం చేసుకోగా, హుస్నాబాద్ మున్సిపాల్టీ హస్తగతమైంది. హుస్నాబాద్‌లో చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన కేడేం లింగమూర్తి బిఆర్ఎస్ చేతిలో ఓటమి చెందటం గమనార్హం. భారతీయ జనతా పార్టీ దుబ్బాకలో రెండు స్థానాలు. గజ్వేల్ ఒకటి, చేర్యాల, హుస్నాబాద్‌లో ఖాతాను తెరువలేదు. మున్సిపల్ ఎన్నికలో బిఆర్ఎస్ మరో సారి తన హవాను కొనసాగించిందని చెప్పక తప్పదు.

## పులి సంచారం పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ సౌజన్య



**ప్రజాపక్షం/బెజ్జంకి:** కోహెడ మండల శివారు ప్రాంతాల్లో పులి ఉన్నట్లు అధికారులు గుర్తించారని అంతే కాకుండా మండల శివారు గ్రామాల ప్రాంతాల్లోకి పులి (పెద్దపులి) సంచరించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రేగుపలల్లి, గుండారం, నర్సింహులపల్లి ,పోతారం, గుగ్గిళ్ళ, తిమ్మాయిపల్లి,గాగిల్లాపూర్ సమీప గ్రామాలైన ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరం లేకున్నా గుట్టల ప్రాంతాలకు అడవులకు పొదలకు ఒంటరిగా వెళ్ళకూడదని, చిన్న పిల్లను, పశువులను బయట వదిలివేయరాదని ఏవైనా అనుమానస్పద కదలికలు గమనించిన వెంటనే తక్షనమే పోలీసులకు లేదా అటవి శాఖ అధికారులకు సమాచారం అందించాని తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ ‘హవా’!

రామగుండం కార్పొరేషన్ ‘హస్త’గతం

పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్‌ల్లో క్లీన్‌స్వీప్

రామగుండంలో ఉనికి కాపాడుకున్న బిఆర్ఎస్

రేసులో సింహం పరుగు, స్వతంత్రులతోపాటు బిజెపి




**ప్రజాపక్షం/పెద్దపల్లి/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లాలో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో అత్యధికంగా అన్నిచోట్ల హస్తం పార్టీ గెలుపు జెండా ఎగరేసింది. దీంతో జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో అన్ని చోట్ల కాంగ్రెస్ శ్రేణుల గెలుపు సంబరాలు మిన్నంటాయి. ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ రామగుండంలో మాత్రమే తన ఉనికిని కాపాడుకున్నది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఎఐఎఫ్‌బి) సింహం గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులు ఎప్పటిలాగే విజయాన్ని సాధించి పార్టీ గుర్తింపును చాటారు. ఇక మరొ జాతీయ పార్టీ అయిన బిజెపి మాత్రం స్వతంత్రులతో కలిసి ఒక స్థానానికి మాత్రమే పరిమితం కావడం విశేషం. రామగుండం కార్పొరేషన్ 59వ డివిజన్‌లో ఎన్నికల ఫలితాలు ఉత్కంఠను రేకెత్తించింది. ఏఐఎఫ్‌బి అభ్యర్థి బాలసాని తిరుపతి కేవలం 2 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి ఖాజా సనాకు 768 ఓట్లు రాగా, తిరుపతికి 770 ఓట్లు వచ్చాయి. తిరిగి రీకౌంటింగ్ నిర్వహించినప్పటికి విజయం తిరుపతిని వరించింది. రామగుండం ఒకటో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మడిపెల్లి విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 59 స్థానాలకు ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించారు. రామగుండం, పెద్దపల్లి కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీలు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల విడుదల సజావుగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**రామగుండం బల్దియాలో...!** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లలో 38 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. మెజార్టీ అభ్యర్థులు గెలుపొంది కాంగ్రెస్ పార్టీకి అధిక్యతను సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించగా, ఏఐఎఫ్‌బీ 6 స్థానాలను గెలుచుకుంది. బిజెపి, సిపిఐ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానంలో గెలుపొందారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థులైన 2వ డివిజన్ వెంగల బాపు, 4వ డివిజన్ కంకణాల మౌనిక, 5వ డివిజన్ మాటూరి సత్యప్రసాద్, 7వ డివిజన్ వేగోలపు రమాదేవి, 9వ డివిజన్ తాళ్లపల్లి యుగేందర్, 12వ డివిజన్ షేక్ బాబు మీయా, 13వ డివిజన్ చుక్కల లావణ్య, 14వ డివిజన్ బదావత్ శంకర్‌నాయక్, 17వ డివిజన్ అనుము స్వరూప, 18వ డివిజన్ దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ మారెల్లి సుశీల, 21వ డివిజన్ కందుల స్వరూప, 22వ డివిజన్ కన్నూరి భాగ్యలక్ష్మి , 23వ డివిజన్ బెంద్రం సునీత, 24వ డివిజన్ కొలని కవిత, 25వ డివిజన్ సిరిశెట్టి సతీష్‌గౌడ్, 30వ డివిజన్ ఇసంపల్లి అంజయ్య, 31వ డివిజన్ షాహేదా, 33వ డివిజన్ మెరుగు భూలక్ష్మి , 34వ డివిజన్ స్వప్న ప్రియ, 35వ డివిజన్ జంగపల్లి రమాదేవి, 36వ డివిజన్ కలువల పద్మావతి, 37వ డివిజన్ ఫజల్, 38వ డివిజన్ నెలకంటి రాము, 39వ డివిజన్ తిప్పారపు మానస, 42వ డివిజన్ పాతపెల్లి కావ్య, 43వ డివిజన్ దొంత శ్రీనివాస్, 45వ డివిజన్ కౌంటం సతీష్, 46వ డివిజన్ మహంకాళి స్వామి, 47వ డివిజన్ దాసరి సాంబమూర్తి, 48వ డివిజన్ రేణికుంట్ల నిర్మల, 49వ డివిజన్ సాగి సంతోష్‌కుమార్, 50వ డివిజన్ ధూళికట్ట సతీష్, 53వ డివిజన్ గట్ల రమేష్, 54వ డివిజన్ ముస్తాఫా, 56వ డివిజన్ కొమ్మ స్వప్న, 57వ డివిజన్ పాతపెల్లి ఎల్లయ్యలు కార్పొరేటర్లుగా గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థులైన 6వ డివిజన్ ఆవుల శ్యామమణి, 10వ డివిజన్ అడ్డాల గట్టయ్య, 15వ డివిజన్ బుర్ర శశికళ, 16వ డివిజన్ మందల రమ, 20వ డివిజన్ తాళ్లచిన్న రాజయ్య, 26వ డివిజన్ బదావత్ నర్సమ్మ, 28వ డివిజన్ దారంగుల కుమార్, 29వ డివిజన్ నిమ్మరాజుల రజని, 40వ డివిజన్ కంజాపురం జయప్రద, 51వ డివిజన్ అకారపు రేఖ, 55వ డివిజన్ కర్క పద్మజ, 58వ డివిజన్ మేకల సమ్మయ్య, 60వ డివిజన్ మేకల శారదలు, బిజెపి అభ్యర్థి 32వ డివిజన్ తోట మమత, సిపిఐ అభ్యర్థి 41వ డివిజన్ మార్కపురి సూర్య, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులైన 3వ డివిజన్ వడ్లూరి రవి, 8వ డివిజన్ పుష్పలత, 11వ డివిజన్ కారెంగుల రమ్య, 44వ డివిజన్ కాల్రావుల దాడి రాజు, 52వ డివిజన్ చిదురాల నాగరాజు, 59వ బాలసాని తిరుపతిగౌడ్, స్వతంత్ర అభ్యర్థి 27వ డివిజన్ అయేషాఖానమ్ కార్పొరేటర్లుగా విజయం సాధించారు.

**పెద్దపల్లి మున్సిపాలిటీలో...!** పెద్దపల్లి మున్సిపాలిటిలో మొత్తం 36 వార్డు స్థానాలకుగాను కాంగ్రెస్ 27, బిఆర్ఎస్ 1, బిజెపి 1, ఫార్వర్డ్ బ్లాక్ 5, స్వతంత్రులు ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థులైన 1వ వార్డు పూర్ల శైలజ, 2వ వార్డు పొస్తం లక్ష్మి , 3వ వార్డు ములుగురి కమల్, 4వ వార్డు కొమ్ము సుధాకర్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 7వ వార్డు ఈర్ల స్వరూప, 9వ వార్డు నాదిం, 10వ వార్డు అక్కపెల్లి సుజాత, 11వ వార్డు పురి అనూష, 12వ వార్డు బొడ్డుపల్లి జగదీష్, 13వ వార్డు పాగల శ్రీకాంత్, 14వ వార్డు అస్లాం పర్వేజ్, 16వ వార్డు నందిని శ్రీనివాస్, 17వ వార్డు తోట ఫణీంద్ర, 19వ వార్డు నల్లాల పద్మ, 21వ వార్డు నూగిళ్ల మల్లయ్య, 22వ వార్డు ఉప్పు స్వరూప, 24వ వార్డు కొట్టే స్వరూప, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 27వ వార్డు ఉనుకొండ సరస్వతి, 28వ వార్డు తూముల లత, 29వ వార్డు ఇల్లందుల రజని, 31వ వార్డు మంథని నర్సింగ్, 32వ వార్డు తిర్రి శ్రీలత, 34వ వార్డు అష్రఫ్, 35వ వార్డు దేవానంది రమాదేవి, 36వ వార్డు మాస్కాన్ సత్‌లు కౌన్సిలర్లుగా గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి 6వ వార్డు వెన్నం సుజాత, భాజపా అభ్యర్థి 15వ వార్డు పెంజర్ల రాకేష్‌లు గెలుపొందారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులైన 18వ వార్డు కలిపాక సంపత్, 20వ వార్డు గణపతి నిర్మల, 23వ వార్డు జడల సురేందర్, 30వ వార్డు ముక్సుదా బేగం, 33వ వార్డు గంగుల సంధ్యారాణిలు, స్వతంత్ర అభ్యర్థులైన 8వ ఫర్జానా నాజ్, 25వ వార్డు షాహేనాజ్ బేగంలు కౌన్సిలర్లుగా విజయాన్ని సాధించారు.

**మంథని మున్సిపాలిటిలో...!** పెద్దపల్లి మున్సిపాలిటిలో మొత్తం 36 వార్డు స్థానాలకుగాను కాంగ్రెస్ 27, బిఆర్ఎస్ 1, బిజెపి 1, ఫార్వర్డ్ బ్లాక్ 5, స్వతంత్రులు ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థులైన 1వ వార్డు కుర్ర లింగయ్య, 2వ వార్డు నూకల కమల్, 4వ వార్డు మద్దికట్ల స్రవంతి, 5వ వార్డు సహేందర్‌రెడ్డి, 6వ వార్డు జానబోజు శ్రీమతి, 7వ వార్డు జంబోజు శ్రీమతి సమ్మయ్య, 8వ వార్డు లైశెట్టి రజిత రాజు, 9వ వార్డు మారుపాక నిహారిక నాగరాజు, 10వ వార్డు పెంటరి రాజేందర్, 11వ వార్డు వొడ్నాల శ్రీనివాస్, 12వ వార్డు వేముల లక్ష్మి సమ్మయ్య, 13వ వార్డు ఎల్లంకి వంశీధర్‌లు కౌన్సిలర్లుగా గెలుపొందారు. అదే విధంగా బిఆర్ఎస్ అభ్యర్థి 3వ వార్డు మాచిడి రాజు, స్వతంత్ర అభ్యర్థి 6వ వార్డు పోతరవేణి శ్రీలత క్రాంతి కౌన్సిలర్లుగా విజయం సాధించారు.

**సుల్తానాబాద్ మున్సిపాలిటీలో...!** సుల్తానాబాద్ మున్సిపాలిటిలో మొత్తం 15 వార్డు స్థానాలకుగాను కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ 1, బిజెపి 1, ఫార్వర్డ్ బ్లాక్ ఒక అభ్యర్థి గెలుపొందారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థులైన 1వ వార్డు ఈర్ల స్వరూప, 2వ వార్డు గాజుల రాజమల్లు, 4వ వార్డు బిరుదు కృష్ణ, 5వ వార్డు గరిగే శోభారాణి, 6వ వార్డు బాకం సాయికిరణ్, 7వ వార్డు వర ప్రదీప్, 8వ వార్డు చింతల రాజు, 9వ వార్డు టికె.ప్రభాకర్, 10వ వార్డు అంతటి పుష్పలత, 13వ వార్డు సిద్ద తిరుపతి, 14వ వార్డు వేగోళం పద్మ, 15వ వార్డు గాదాసు మంజులలు కౌన్సిలర్లుగా గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి 11వ వార్డు కల్వల శంకరమ్మ, బిజెపి అభ్యర్థి 3వ వార్డు కందునూరి సమత, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి 12వ వార్డు అమిరిశెట్టి శ్రావణిలు కౌన్సిలర్లుగా గెలుపొందారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్, సిపిఐ కూటమి కైవసం



**ప్రజాపక్షం / క్యాతనపల్లి :** క్యాతనపల్లి మున్సిపాలిటీపై బిఆర్ఎస్, సిపిఐ కూటమి ఆధిపత్యం సాధించింది. మొత్తం 22 వార్డులకు గాను ఈ కూటమి 14 స్థానాలను కైవసం చేసుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. శుక్రవారం ఆర్కె ఓసిపి క్లబ్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది. ఫలితాల వివరాల ప్రకారం బిఆర్ఎస్ 10, సిపిఐ 4, కాంగ్రెస్ 7 స్థానాల్లో విజయం సాధించగా, ఒక చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. సింగరేణి ప్రాంతమైన క్యాతనపల్లిలో కార్మిక వర్గం మద్దతు కూటమి విజయానికి ప్రధాన కారణమైంది. బిఆర్ఎస్, సిపిఐ వ్యూహాత్మక పొత్తు ఇక్కడ సక్సెస్ అయిందని స్థానిక నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ, ఆ పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఎ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్‌రావు, మున్సిపల కమీషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెను ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణలతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు.మున్సిపల్ కార్పోరేన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది,కౌంటింగ్ సూపర్‌వైజర్లు 132 మంది కౌంటింగ్ సహాయకులను కేటాయించినట్లు తెలిపారు.

## మేయర్ ఎవరికి దక్కనుందో ?

ఉత్కంఠ రేపిన కార్పొరేషన్ ఎన్నికలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠగా సాగాయి. చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలో మధ్యాహ్నం వరకు ఫలితాలు వెలువడగా రాత్రి 8 గంటల వరకు కూడా పూర్తి పథకాలు వెలువడకపోవటం జిల్లా ప్రజల్లో, ఓటర్లలో నాయకులలో మరింత ఉత్కంఠను రేపింది. జిల్లా మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో నిలువగా బీజేపీ 28 డివిజన్లలో గెలుపొందగా కాంగ్రెస్ 18 డివిజన్లలో ఎంఐఎం 13 డివిజన్లలో టీఆర్ఎస్ ఒక డివిజన్లలో గెలుపొందింది.కాంగ్రెస్ నుంచి మేయర్ అభ్యర్థి ఓటమి చెందటంతో కాంగ్రెస్ నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా గెలిచిన బీఆఆర్ఎస్ అభ్యర్థి బీజేపీ వైపు మొగ్గుచూపటంతో మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందోనని ఆ అదృష్టవంతులు ఎవరోనని ఓటర్లు నాయకులతో పాటు జిల్లా మొత్తం కార్పొరేషన్ వైపు చూస్తుంది. ఏది ఏమైనా ఏం నేర్పిటం ఎవరికి దక్కుతుందోననేది మాత్రం వేచి చూడాల్సిందే ? బీజేపీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందటం హోరాహోరీగా సాగిన ఈ పోరులో నువ్వా నేనా అన్నట్లుగా కౌంటింగ్ ఫలితాలు వెలువడటం ఇందుకు గమనార్హం.

## పిసిసిని కలిసిన నూతన కాంగ్రెస్ కౌన్సిలర్లు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్‌మున్సిపల్ 2వ విడత సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా జిల్లా కేంద్రంలో కలిసారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్‌ల ఆధ్వర్యంలో పీసీసీని నూతన కౌన్సిలర్ సభ్యులు కలిసారు. విజయం సాధించిన కౌన్సిలర్లకు పీసీసీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి విజయం అందించిన భీమ్‌గల్ పట్టణ ప్రజలకు పీసీసీ ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. నూతన కౌన్సిలర్లు సంటి లత, ఆరెపల్లి శ్రీజ, పర్శ కుశ లత, తోట సతీష్, బోదిరే నాగమణి, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యానాయక్‌లతో పాటు పార్టీ మండల అధ్యక్షులు బోదిరె స్వామి, పట్టణ అధ్యక్షులు నర్సయ్య ఉన్నారు.

## భీమ్‌గల్ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మున్సిపల్ 2వ విడత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 11 గంటల వరకు సాగింది. కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు ఆరేపల్లి శ్రీజ, 2వ వార్డు పర్శ కుశలత, 3వ వార్డు తోట సతీష్, 6వ వార్డు బోదిరే నాగమణి, 7వ వార్డు అంజుమ్‌అలీ, 8 సందీప్, పది సంటి లత, 11 సంగ్యనాయక్ గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి 4వ వార్డు గున్నాల లక్ష్మి , 5వ వార్డు బోదిరె లావణ్య, 9వ వార్డు నీలం రవి 12వ వార్డు మల్లెల అనుపమ విజయం సాధించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో బోని కొట్టిన కాంగ్రెస్ భీమ్‌గల్ బల్దియా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ మొత్తం 12 వార్డులకు గాను 8 వార్డుల్లో హస్తం పార్టీ గెలుపు నాలుగు వార్డులకే పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ ఉనికి చాటని బీజేపీ.

# నిర్మల్ 'పుర'పోరులో హస్తం హవా..

### అప్పల వంశం సరికొత్త రికార్డు..
### నాలుగో తరం వారసురాలిగా చైర్మన్ పీఠంపై అప్పల కావ్య గణేష్..!



**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో మొత్తం 42 వార్డులకు గాను కాంగ్రెస్ 25 స్థానాలను కైవసం చేసుకుని ఏకపక్ష మెజారిటీని సాధించింది.ప్రధాన ప్రతిపక్షంగా బిజెపి 14 స్థానాలతో సరిపెట్టుకోగా,ఎంఐఎం 2,బిఆర్ఎస్ 1 స్థానానికి పరిమితమయ్యాయి.

**వారసత్వవైభవం..**
**అప్పల వంశం అరుదైన ఘనత..**

ఈ విజయం అప్పల వంశానికి మరో చారిత్రక మెలురాయిని అందించింది గత మూడు తరాలుగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్లుగా సేవలందించిన అప్పల కుటుంబం నుంచి,ఇప్పుడు నాలుగో తరం ప్రతినిధిగా అప్పల కావ్య చైర్మన్ పీఠాన్ని అధిరోహించబోతున్నారు.పార్టీ అధిష్టానం ఇప్పటికే అప్పల కావ్య(వార్డు 36విజేత),పేరును ఖరారు చేయగా,ఆమె భర్త అప్పల గణేష్ చక్రవర్తి(వార్డు 37 విజేత)తో కలిసి కౌన్సిల్‌లో అడుగుపెట్టనున్నారు.ఒకే కుటుంబం నుంచి నాలుగో తరం వ్యక్తి పురపాలక పీఠాన్ని దక్కించుకోవడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

**వార్డుల వారీగా విజేతల వివరాలు..**
**కాంగ్రెస్ నుంచి విజయం సాధించిన వారు**

వార్డు 1(కత్తి నరేందర్),4,పెండెమ్ శ్రీనివాస్,వార్డు 5,గుంజాల లక్ష్మి ,వార్డు7,సలేహా తబస్సుం, వార్డు12 ,బిక్నూరి సుమలత,వార్డు 17ఃఅన్సారి బేగం,వార్డు18 ఃచనిగారపు నరేష్ కుమార్,వార్డు 20 రఫీ యుద్దీన్,వార్డు 21,షబానా,వార్డు 22 మహమ్మద్ ఇమ్రాన్ ఉల్లా,వార్డు 23 రుకియా ఫిర్దోస్,వార్డు 25ఃలక్కకుల హరీష్,వార్డు 26 ఃఆకుల విజయలక్ష్మి ,వార్డు 27ఃఅయేషా కౌసర్, వార్డు 28ఃగేపు గోపీనాథ్,వార్డు 30ఃసముందర్ పల్లి రాజు,వార్డు 32ః మొహమ్మద్ హసన్ముద్దీన్,వార్డు 35ః నుజహత్ పర్వీస్,వార్డు 36ః అప్పల కావ్య,వార్డు 37ఃఅప్పల గణేష్ చక్రవర్తి,వార్డు 38ఃనాందేడపు అన్నపూర్ణ,వార్డు 39ఃతౌహీద్ ఉద్దీన్,వార్డు 40ః అడప విజయలక్ష్మి ,వార్డు 42ఃమహమ్మద్ జాక్ హొద్దీన్..

**బిజెపి విజేతలు వీరే..**

వార్డు 2ఃసాదం స్వప్న,వార్డు 3ఃశ్రీరామోజు నరేష్,వార్డు 6ఃకూన శశాంక్ కుమార్,వార్డు 10ఃవినిషా లక్ష్మి ,వార్డు 11ఃరేజర్ల హేమలత,వార్డు 13ః ధర్మాజీ గారి రమ్య, వార్డు 14 బద్నాల రాజు,వార్డు 15ః సూరజ్ నాయక్, వార్డు 16ఃరావులవార్ వితలేశ్వర్,వార్డు 19ఃఅయిన విజయలక్ష్మి ,వార్డు 24ః ఒడిసిల లక్ష్మి ,వార్డు 31ః జింక సురేందర్,వార్డు 33ఃఖుమ్మం సురేందర్,వార్డు 34ఃగంజి విజయ్ అలాగే ఎంఐఎం నుండి వార్డు 29లో నజియా తరాన్నుం,వార్డు 41లో రహత్ ఫాతిమా గెలవగా,బిఆర్ఎస్ నుండి వార్డు 9లో శ్రీకాంత్ యాదవ్ మాత్రమే



విజయం సాధించారు.

**16న పట్టాభిషేకం..**

స్పష్టమైన మెజారిటీ ఉండటంతోఎలాంటి రాజకీయ ఒడిదుడుకులు లేకుండా కాంగ్రెస్ పార్టీ తన కౌన్సిలర్లను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించింది(క్యాంపు) వీరంతా ఈనెల 16వ తేదీన నిర్మల్‌కు చే రుకోనున్నారు.అదే రోజున అధికారికంగా అప్పల కావ్య చైర్మన్‌గా ప్ర మాణ స్వీకారం చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.యువ నాయకత్వంతో నిర్మల్ పట్టణం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌దే హవా

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్‌ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠభరితంగా శుక్రవారం సాగింది. రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు. కాగా 16వ తేదీన మే యర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరుగనుండటంతో గెలుపొందిన అభ్యర్థులు శుక్రవారం రాత్రి క్యాంపుకు తరలివెళ్ళారు. మొ త్తం 60 వార్డులకు గాను నోటాకు 564 ఓట్లు రాగా, 1132 ఓట్లు చెల్లకుండా పోయాయి. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 742 ఓటు పో లింగ్ కాగా మొత్తం 1,81,778 ఓట్లకు 1,17,984 ఓట్లు పోల్ అయినట్లు తెలిపారు.

**డివిజన్‌ల వారీగా కార్పొరేటర్ల విజేతల వివరాలు..**

1వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీపతి కవిత, 2వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట యశోద, 3 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పత్తి ప్రకృతి, 4వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి గుమ్మడి శ్రీనివాస్, 5 డివిజన్ బిజెపి అభ్యర్థి తోటపల్లి రాజేశ్వరి, 6వ డివిజన్ బిజెపి అభ్యర్థి వనపర్తి కేత,7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి వేల్పుల రవీందర్,8వ డివిజన్ ఎఐఎఫ్‌బి అభ్యర్థి మేకల రమేష్,9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సురిమిల్ల సౌమ్య,10 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రాచకొండ గోపాల్‌రావు, 11 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదమల్ల హరికృష్ణ, 12వ డివిజన్ బిజెపి అభ్యర్థి కస్తూరి నాగరాజు, 13 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి వారణాసి సమ్మయ్య, 14వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి తూముల నరేష్, 15 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు శ్రీనివాస్, 16వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బియ్యాల త్రివేణి, 17వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లగిశెట్టి రాజయ్య,18వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రాజమల్ల కవిత, 19వ డివి జన్ కాంగ్రెస్ అభ్యర్థి కాకుల వనలక్ష్మి , 20 వ డివి జన్ కాంగ్రెస్ అభ్యర్థి గంగవరపు వెంకటేశ్వర్లు, 21వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి జోగుల సదానందం, 22వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థికం కణాల రోజు, 23 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి కర్రు శంకర్, 24వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బొద్దు స్వప్న, 25 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి తోట రజిత, 26వ డివిజన్ ఎఐఎఫ్‌బి అభ్యర్థి రవి, 27వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కొండ రాజేశ్వరి, 28వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి అమృతరాజ్‌కుమార్, 29వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండారి సుధాకర్, 30 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కర్రె శ్రీనివాస్, 31 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి తాళ్ళ సంపత్‌రెడ్డి, 32వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి దర్ని మధుకర్, 33 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంబడి కుమారస్వామి, 34వ డివిజన్ జనసేన అభ్యర్థి అగ్గు సాగర్, 35 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మర్రి సరిత, 36వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అగలడ్యూటి రాణి, 37వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఎండి ఖలీద్, 38వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పూదరి విజయరాణి, 39వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పూదరి సునిత,40 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శశికళ,41 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి శేరు శ్రీలక్ష్మి ,42వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చిందం సత్యవతి,43 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు జ్యోతి,44వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఓమాకుల కిషన్, 45 డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి దోమల సునీత, 46వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పెంట రజిత, 47వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి కలువల వెంకటసాయి, 48వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి వేములపల్లి దుర్గలక్ష్మి , 49వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి అబ్దుల్ సత్తార్, 50 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి పెట్టం స్వరూపా, 51 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి నీలి స్వప్న, 52వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి, 53 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి నూర్జహాన్ బేగం మహ్మద్, 54వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చల్ల రమ్య, 55 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గాండ్ల సత్తమ్మ, 56వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి నల్ల శంకర్, 57వ డివిజన్ బిజెపి అభ్యర్థి ముఖేష్‌గౌడ్, 58వ డివిజన్ బిజెపి అభ్యర్థి బొట్ల అనిత, 59వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మాదంశెట్టి సత్యనారాయణ,60 వ డివిన్ కాంగ్రెస్ అభ్యర్థి అఫ్రీన్ సుల్తాన్ లు విజయం సాధించారు.

## కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ

75 శాతం సీట్లు గెలవటం గొప్ప విషయం
టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర ప్రజలు విజ్ఞులని, కాంగ్రెస్ పార్టీకి పరిపూర్ణమైన మెజార్టీ ధన్యవాదాలు తెలుపుతున్నామని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలనుద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 75 శాతం సీట్లు గెలవటం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సీనియర్ మంత్రుల సమన్వయంతో జిల్లా ఇన్‌చార్జిలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందరి సమిష్టి కృషితో ముందుగానే చెప్పినట్లుగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70 నుంచి 75 శాతం సీట్లు గెలుచుకోనుందన్నారు. ఇప్పటివరకు డిక్లేర్ అయిన మున్సిపల్ ఎన్నికల్లో 65 నుంచి 70 శాతం వరకు గెలుచుకున్నట్లు తెలుస్తుందన్నారు. నిజామాబాద్, కరీంనగర్ కార్పోరేషన్లలో మత విద్వేషాలు రెచ్చగొట్టిన కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాల్సిన మద్దతును ప్రజలు ఇచ్చారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు తాను ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో మేము ఇచ్చిన మాట నిలబెట్టుకుని పనులు చేసి ప్రజల మద్దతు కూడగడుతామన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తాదని ధీమా వ్యక్తం చేశారు.

## బైంసా మున్సిపాలిటీలో పోటాపోటీ..

ఏ పార్టీకీ దక్కని మెజారిటీ.. కింగ్ మేకర్లుగా స్వతంత్రులు..!



**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లాలోని కీలకమైన బైంసా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనాన్ని సృష్టించాయి.ఉదయం నుడి అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో ఏ పార్టీకి కూడా మున్సిపల్ పీఠాన్ని అధిరోహించడానికి అవసరమైన స్పష్టమైన మెజారిటీ లభించలేదు.మొత్తం 26 వార్డులు ఉన్న ఈ మున్సిపలిటీలో మ్యాజిక్ ఫిగర్ 14 కాగా,ఏ ప్రధాన పార్టీ కూడా ఆ మార్కును చేరుకోలేకపోయింది.దీంతో బైంసా పురపాలక పీఠం హంగ్ దిశగా సాగుతోంది.ఎంఐఎం ఈసారి 12 వార్డులతో అతి పెద్ద పార్టీగా అవతరించింది.కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క స్థానంతో సరిపెట్టుకోగా,అధికార బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో బోణీ కొట్టలేకపోయింది.విజేతల వివరాల్లోకి వేళ్తే ఎం ఐఎం తరుపున అబ్దుల్ ఖాదర్,మహ్మద్ అమీర్,తబ్సీమ్ బేగం,నెహా చిన్,దడ్డే సమ్రత,పర్జన బేగం,ఫైజుల్లా ఖాన్,నజీర్ హమ్మద్,కదిరా బేగం,రోహ సుల్తానా, మహ్మద్ బబీర్ హమ్మద్,మహ్మద్ అబ్దుల్ మజీత్ విజయం సాధించారు.బిజెపి అభ్యర్థులుగా అమోల్,చింతపండు రజిత,చెర్లను భాష్,దగ్గే శ్రీకాంత్,నిమ్మల ప్రవీణ్,అల్లెం లక్ష్మి జయకేతనం ఎగురవేశారు.ఇక స్వతంత్రులుగా బరిలోకి దిగిన రామబాయి,రాధికా,వాడ్నపు శ్రీనివాస్,ధర్మవరం శ్రీనివాస్(వాసు),తుమ దత్తు,ఫరీం బేగం,బిబి కుతిజ సిద్దికు తమ తమ వార్డుల్లో పాగా వేశారు.26వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఫిర్దౌజ్ బేగం విజయం సాధించారు.మున్సిపల్ చైర్మన్ గిరి ఎవరిని వరిస్తుందో చూడాలి.

## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు పోటాపోటీగా సీట్లు

### బిఆర్ఎస్ 32, కాంగ్రెస్ 32, బిజెపి 10 బిఎస్‌పి 01
### నాలుగు మున్సిపాలిటీలలో అనూహ్య ఫలితాలు
### ఉత్కంఠ రేపుతున్న చైర్మన్ల ఎన్నిక

**ప్రజాపక్షం మెదక్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లాలో శుక్రవారం ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం అయ్యింది. మూడు రౌండ్ లలో ఓట్లను లెక్కించారు. ఎన్నికల్లో జిల్లాలో అధికార కాంగ్రెస్ కు చెందిన అభ్యర్థులు, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ కు చెందిన అభ్యర్థులు పోటాపోటీగా సీట్లను గెలుపొందారు. దింతో మెదక్ జిల్లాలో అనూహ్యంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. నాలుగు మున్సిపాలిటీల ఎన్నికల్లో బిఆర్ఎస్ 32 సీట్లు, కాంగ్రెస్ 32 సీట్లు, 10 బీజేపి, 01బిఎస్పీ పార్టీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. ఒక్క రామయంపేట్ మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ కు ఎక్కువ సీట్లు వచ్చాయి. తూప్రాన్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఖతాలో వేసుకుంది. నర్సాపూర్, మెదక్ మున్సిపల్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ కు సమానంగా సీట్లు రావడంతో హంగ్ ఏర్పడే అవకాశం ఉంది. ఇక్కడ బీజేపీ, బిఎస్పీ అభ్యర్థులు కీలకం కానున్నారు. దింతో రెండు మున్సిపాలిటీలో చైర్మన్ ల ఎన్నిక ఉత్కంఠ భరితంగా మారింది. జిల్లాలో 74 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 286 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మెదక్ మున్సిపాలిటీ లో 32 వార్డులు ఉండగా 32 వార్డు అభ్యర్థిగా గోదల మానస సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 31 వార్డులకు ఎన్నికలు జరిగాయి. అందులో 15 మంది బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 14 మంది అభ్యర్థులు ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ నుంచి 02 అభ్యర్థులు, బిఎస్పీ నుంచి 01 అభ్యర్థి గెలిచారు. మెదక మున్సిపల్ లో హంగ్ ఏర్పడే అవకాశం ఉంది.



రా మయంపేట మున్సిపాలిటీ పీఠం కా ంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక్కడ 12 వార్డులకు గాను 8 వార్డులు కాంగ్రెస్ విజయం సాధించింది. 3 వార్డులు బిఆర్ఎస్ , 1 వార్డు బీజేపీ గె లిచాయి. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో కాంగ్రెస్ పీఠం దక్కించుకుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్ గెలుచుకుంది. ఇక్కడ 16 వార్డులకు గాను 9 వార్డులు బిఆర్ఎస్ సాధించింది. 4 వార్డులు కాంగ్రెస్ , 3 వార్డులు బీజేపీ గెలిచింది. ఎక్కువ బిఆర్ఎస్ గెలవడంతో ఆపార్టీ పీఠం దక్కించుకుంది. దీంతో గులాబీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో హంగ్ ఏర్పడింది. ఇక్కడ మొత్తం 15 వార్డులకు గును కాంగ్రెస్ 6, బిఆర్ఎస్ 5, బీజేపీ 4 వార్డులు గెలిచాయి. మ్యాజిక్ ఫిగర్ సంఖ్య 8 ఎవరూ సాధించకపోవడంతో హంగ్ ఏర్పడనుంది. ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో హంగ్

### కాంగ్రెస్‌కి4, బిఆర్ఎస్‌కు 2
### 5 మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడింది



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో మున్సిపాలిటీకి జరిగిన ఎన్నకల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత రాలేదు. జిల్లాలో 11 మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీకి 4 స్థానాల్లో, బిఆర్ఎస్‌కు 2 స్థానాల్లో స్పష్టమైన అధిక్యత లబించింది. మిగితా 5 స్థానాల్లో ఏ పార్టీకి స్పష్టమైన అధిక్యత లభించలేదు. హంగ్ ఏర్పడింది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి, సదాశివపేట, నారాయణఖేడ్, అందోల్ జోగిపేట గెలుపొందగా ,బిఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం, గుమ్మడిదలలో గెలుపొందింది. మిగితా 5 మున్సిపాలిటిల్లో జిన్నారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, కోహీర్, జహీరాబాద్ లలో ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది.

**సంగారెడ్డిలో కాంగ్రెస్ హవా..**

సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి 38 వార్డుల్లో 22 గెలుచుకుని స్పష్టమైన ఆధి క్యం సాధించింది. జగ్గారెడ్డి బలపరచిన అభ్యర్థులు విజయం సాధించడంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. మున్సిపాలిటీలో టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తన పంతాన్ని ఎట్టకేలకు నెగ్గించుకున్నారు. ఇక్కడ 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో నిలువగా అత్యధికంగా 22 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలిచి నిలిచారు. ఇకపోతే రెండో స్థానంలో బిఆర్ఎస్ పార్టీ నిలిచింది. 10 మంది ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని విధంగా స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ముగ్గురు అభ్యర్థులు కౌన్సిలర్ గా గెలుపొందడం విశేషం, అలాగే బిజెపి పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు కౌన్సిలర్ గా గెలుపొంది. నాలుగో స్థానంలో స్థానంలో నిలిచింది. ఎంఐఎం పార్టీకు కేవలం ఒకే సీటే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ నుంచి జగ్గారెడ్డి బలపరచిన అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందడంతో ఇక చైర్మన్ సీటు కాంగ్రెస్ పార్టీకి దక్కింది. జగ్గారెడ్డి ముందుగానే ప్రకటించిన 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కూన వనిత సంతోష్ ఎన్నికల్లో గెలుపొందగా చైర్మేన్ గా ఆమె నిలవనుంది. అలాగే 26వ వార్డు నుంచి ఆ పార్టీ నుంచి గెలుపొందిన షఫీ వైస్ చైర్మన్ గా అవకాశం ఖాయమైపోయింది. మొత్తంగా సంగారెడ్డిలో తన మార్కును మరోసారి నిరూపించుకున్నారు. అలాగే సదాశివపేటలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎక్కువ సంఖ్యలో గెలుపొందడంతో అక్కడ కూడా పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థి బరిలో ఉండనున్నారు.

**సదాశివ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం :** సదాశివపేట మున్సిపల్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పట్టణంలోని మొత్తం 26 వార్డులకు గాను కాంగ్రెస్ 16 వార్డులను గెలుచుకోగా ,బీఆర్ఎస్ 08, బీజేపి 01, స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు గెలుపొందారు.

**సదాశివపేటలో కాంగ్రెస్ హవా..**

దామోదర్ రాజనర్సింహా నేతృత్వంలో అందోల్ జోగిపేట మున్సిపాల్టీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించింది. 20వ వార్డుల్లో 16 కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. మంత్రి దామోదర్ రాజనర్సింహా చేసిన అభివృద్ధి సంక్షేమే గెలుపుకు నాంది పలికాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాదంచిన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే విజయమన్నారు.



## చెన్నూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

విజయంపై మంత్రి వివేక్ హర్షం

**ప్రజాపక్షం/చెన్నూరు :** ఉత్కంఠ భరితంగా సాగిన చెన్నూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మొత్తం 18 వార్డులకు గాను కాంగ్రెస్ 11 స్థానాలను గెలుచుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ వార్డులను కైవసం చేసుకోగా బిఆర్ఎస్ 4 సీట్లు, బిజెపి 2 సీట్లు, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. గత కొంతకాలంగా మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ ఈ ప్రాంతంలో పట్టు సాధిస్తుండటంతో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఎన్నికలకు ముందే పట్టణంలో రోడ్లు, నాళాలు వంటి అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీని బిఆర్ఎస్ కైవసం చేసుకోగా చెన్నూరులో కాంగ్రెస్ గెలవడంతో మంత్రికి ఊరట లభించినట్లయింది. అయితే భవిష్యత్తులో ప్రజలతో మమేకమై పాలన సాగించకపోతే ప్రభావం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం మెదక్ :** మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్, న్సాపూర్, రామయంపేట్,తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

